క్లుప్తంగా

కేంద్ర మంత్రి సంజయ్‌ని కలిసిన నాయకులు



బండి సంజయ్‌తో బీజేపీ నాయకులు

గన్నేరువరం: కేంద్ర హోంశాఖ సహాయం మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కరీంనగర్‌లో బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం కలిశారు. గునుకులకొండాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బూట్ల జగన్మోహన్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి పర్శరాములు, సోషల్ మీడియా కన్వీనర్ గూడెల్లి మల్లేశం గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. అనంతరం మంత్రిని శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యుత్ వాహనాలదే భవిష్యత్



మాట్లాడుతున్న కందుకూరి శంకర్

హుజూరాబాద్: విద్యుత్ వాహనాలదే భవిష్యత్ అని కిట్స్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ అన్నారు. శుక్రవారం కళాశాలలో విద్యుత్ వాహనాలపై అవగాహన సదస్సు ముగింపు సమావేశంలో మాట్లాడారు. ఎలక్ట్రికల్, మెకానికల్ విద్యార్థులకు ఆటోమొబైల్, విద్యుత్ రంగాల్లో అపార ఉపాధి అవకాశాలున్నాయని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రాజెక్టు వర్క్ చేసినప్పుడు తమకు అభిరుచి ఉన్న సాంకేతిక సమస్య మీద పనిచేయటం ద్వారా అవగాహన కలుగుతుందన్నారు. ఉద్యోగంలో చేరే ముందే సమస్యపై అవగాహన ఉంటుందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం విద్యుత్ వాహనాలు వస్తున్నాయని, భవిష్యత్‌లో ఫ/ల్ డిమాండ్ ఉంటుందన్నారు. అనంతరం విద్యుత్ వాహనాల లాభనష్టాల గూర్చి వివరించారు. సదస్సులో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఈశ్వరయ్య, కళాశాల రిజిస్టర్ వి.రాజేశ్వరరావు, కళాశాల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ వి.ఇంద్రనీల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ యోగేశ్ పండలిక్, అధ్యాపకులున్నారు.

విద్యార్థులు ప్రణాళికతో చదవాలి



మాట్లాడుతున్న హెచ్‌ఎం రామస్వామి, టీచర్లు

సైదాపూర్: పదో తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. మండలంలోని ఆకునూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఇళ్లను హెచ్‌ఎం రామస్వామి, ఉపాధ్యాయులు సుధాకర్, బాస్కర్ శుక్రవారం సందర్శించారు. ఇంటి వద్ద విద్యార్థులు చదువుతున్నారా లేదా తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. వేకువ జామున లేచి చదువుకోవాలంటూ ఫోన్ చేస్తున్నామని, పిల్లలు చదువుకోవడానికి ఇంటిలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రణాళికాతో చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు.

గడ్డిమందు పంపిణీ



గడ్డి మందు అందజేస్తున్న ఎఈవో

గంగాధర: మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామంలో ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎం పథకంలో భాగంగా వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు శుక్రవారం ఉచితంగా గడ్డి మందు పంపిణీ చేశారు. జీరో టిల్లేజి పద్ధతి (వరి కొయ్యల్లో) మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులకు ప్రభుత్వం తరుపున ఉచితంగా గడ్డి మందు అందజేస్తున్నామని వ్యవసాయ విస్తరణ అధికారి గోపిచంద్ తెలిపారు.

సీఎం కప్ పోటీలో ఎల్ఎండీ విద్యార్థుల ప్రతిభ

తిమ్మాపూర్: రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లో మండలంలోని ఎల్ఎండీ కాలనీ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు సత్తా చాటారు. డిసెంబర్ 7 నుంచి జనవరి 2 వరకు జరిగిన క్రీడాంశాలలో ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పీడీ బన్సీలాల్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయపాల్ రెడ్డి, ముంతాజ్ ఫాతిమా, భాస్కర్ రెడ్డి అశోక్ రవి, సుశీల విజయదేవి, సంపత్ కుమార్, లచ్చమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లోని స్కూల్, కాలేజీల్లో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. పూలే చిత్రపటం, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మహిళా టీచర్లు, లెక్చరర్లు, క్రీడాకారులను సన్మా నించారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక సేవ సామాజిక న్యాయం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. పలు పార్టీలనాయకులు పాఠశాల, అంగన్‌వాడీ టీచర్లను సన్మానించారు. అనంతరం సాయిత్రిబాయి సేవలను కొనియాడారు. మహిళలను చైతన్య పరిచేందుకు విద్య ఎంత అవసరమో వివరించారు. మహిళలకు విద్య ఎంతో అవసరమని గుర్తించి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు తన జీవితాంతం కృషి చేసిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అని పలువురు అధికారులు కొనియాడారు. మహిళా విద్య కోసం ఆమె చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.



చిగురుమామిడి: మహాత్మా జ్యోతిబా, సావిత్రిబాయిపూలే విగ్రహాలకు పూలమాలలు వేస్తున్న నాయకులు



జమ్మికుంటలో అధ్యాపకుల నివాళి



హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, నాయకులు నివాళి



గన్నేరువరంలో సావిత్రిబాయి పూలే జయంతి



సైదాపూర్‌లో అంగన్‌వాడీటీచర్‌కు సన్మానం



రామడుగు: మహిళా టీచర్లకు సన్మానం

ప్రైవేటు ఆసుపత్రుల పరిశీలన



ఆసుపత్రిని పరిశీలిస్తున్న చందు, తదితరులు

జమ్మికుంట: పట్టణంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నాయి. డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు శుక్రవారం ఆసుపత్రులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనలు పాటించడంతోపాటు రోగులకు మంచి వైద్యం అందించాలని, రిజిస్ట్రేషన్ లేకుండా దవాఖానలు నిర్వహణ కొనసాగిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యూకేటర్ పంజాల ప్రతాప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, నాయకులు

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

చొప్పదండి: రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైద్యుల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. డీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, యు.వేణుగోపాల్, జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, ప్రధానకార్యదర్శి అంజయ్య, నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, వీరేశం, షరీఫ్, కృష్ణ, సత్యనారాయణ, సమత, లక్ష్మీ పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో డీటీఎఫ్ డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేణు, సంపత్, సమ్మిరెడ్డి, ప్రకాష్, బాలరాజు, అన్నపూర్ణ, రాధికరాణి, కౌసల్య, రామకృష్ణ, సుధాకర్, శంకర్, సత్యం, సురేష్, మనోహర్‌రెడ్డి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: ముదిమాణిక్యం జెడ్పీఎస్ఎస్‌లో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఎంఈవో పావని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డీటీఎఫ్ మండల అధ్యక్షుడు మునిప్రసాద్, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు లక్ష్మణ్‌రావు, తిరుపతిరెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.



ఇల్లందకుంటలో...



చిగురుమామిడిలో....

లారీలను అడ్డుకున్న కాలనీవాసులు



లారీలను అడ్డుకున్న మారుతినగర్ కాలనీవాసులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని మారుతినగర్ కాలనీవాసులు శుక్రవారం రాత్రి లారీలను అడ్డుకున్నారు. హుజూరాబాద్ మండలం ఇందిరానగర్, శాలపల్లి గ్రామాల్లోని గోదాంల వద్దకు లారీలు మారుతినగర్ మట్టి రోడ్డు మీదుగా వెళ్తుండటంతో దుమ్ము ధూళితో అనారోగ్యానికి గురై ఆసుపత్రుల పాలవుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. పదిహేనేళ్లుగా లారీల రాకపోకలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదాంల్లో నిల్వ చేసిన బియ్యం వల్ల లక్క పురుగులు, లారీల రవాణాతో ప్రమాదాలు జరిగాయని, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి సమస్యలను తీసుకుపోయినా పట్టించుకోవడం లేదని వాపోయారు. జమ్మికుంట పీఏసీఎస్ చైర్మన్ పొనంటి సంపత్, కాంగ్రెస్ నాయకులు పిడుగు కావ్య సంఘటన స్థలానికి చేరుకొని, గోదాంల నిర్వాహకులతో ఫోన్‌లో మాట్లాడారు. దుమ్ము ధూళి లేవకుండా నీరు చల్లించడంతోపాటు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని తెలపడంతో కాలనీవాసులు ఆందోళన విరమించారు.

బ్రిడ్జి నిర్మించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న రైల్వే ప్రజా సంబంధాల మెంబర్ శ్రీనివాస్,తదితరులు

జమ్మికుంట: జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రైల్వే ప్రజా సంబంధాల మెంబర్ అనుమాస శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామగుండం రైల్వే ఏడీఈ(అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్) ఎంకే గుప్తాకు గురువారం వినతిపత్రం అందజేశారు. రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్ చివరకు ప్రయాణికులు, పరిసర పట్టణ, వివిధ గ్రామాల ప్రజలు పట్టాలు దాటుకుంటూ వెళ్లడం సమస్యగా ఉందన్నారు. కొత్తపల్లి పట్టణ చివరి నుంచి రైల్వే స్టేషన్ బయటకు ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో దూడం శ్రీనివాస్, సోమ రవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



లారీ డ్రైవర్లకు సూచనలిస్తున్న అధికారి వేణు

హుజూరాబాద్: వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని హుజూరాబాద్ రవాణాశాఖాధికారి కంచి వేణు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం పరకాల క్రాస్‌రోడ్డు వద్ద లారీ డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలను వివరించారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలని, బండి కండిషన్‌ను తరచూ చెక్ చేసుకోవాలని, లారీ డ్రైవర్లు వాహనాలను ఓవర్ టేకు చేయొద్దన్నారు. పరిమితికి మించి లోడ్ తరలించొద్దని, మద్యం సేవించి వాహనాలను నడపొద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డు శ్రీకాంత్‌గౌడ్ ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



సీఎం రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సచివాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని అకాంక్షించారు.

నూతన కార్యవర్గం



నియామకపత్రం అందిస్తున్న సంజయ్

హుజూరాబాద్: బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ హుజూరాబాద్ మండల కార్యవర్గాన్ని శుక్రవారం ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుడికాల భాస్కర్, జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు పంజాల తిరుపతిగౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాట్రపల్లికి చెందిన పెరుమాండ్ల కోటేశ్వర్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా కందుకూరి భాస్కరాచారి, ప్రధాన కార్యదర్శిగా వేముల రమేశ్, కార్యదర్శిగా కట్ల రవీందర్, ప్రచార కార్యదర్శిగా దాసరి రాజు, సోషల్ మీడియా కన్వీనర్‌గా కోలా సాయికుమార్, కో కన్వీనర్‌గా చిదురాల శ్రావణ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా పత్తిపాక భావన రుషి నియామకమయ్యారు. నూతన కమిటీ సభ్యులకు నియామక ఉత్తర్వులు అందజేశారు. రాష్ట్ర కార్యదర్శులు సంపత్, రావుల రాజేశ్ పాల్గొన్నారు.

నిధులు మంజూరు

శంకరపట్నం: కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి రూ.ఐదులక్షల నిధులను కలెక్టర్ పమేలాసత్పతి మంజూరు చేశారని ఎంపీడీవో కృష్ణప్రసాద్ తెలిపారు. గతేడాది డిసెంబర్ 31న కలెక్టర్ కేశవపట్నం పీహెచ్‌సీని తనిఖీ చేసి సమస్యలు తెలుసుకొని నిధులు మంజూరు చేశారని వివరించారు. పీహెచ్‌సీ ఆవరణలో మొక్కల పెంపకం, గార్డెనింగ్, ఫార్మసీ తదితర గదుల నిర్మాణం కోసం అధికారులు ప్రతిపాదనలు తయారు చేస్తున్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

కరీంనగర్‌రూరల్: బొమ్మకల్‌లోని సర్వేనంబర్ 765 ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ కట్టడాన్ని శుక్రవారం రెవెన్యూ, పంచాయతీ అధికారులు కూల్చివేశారు. ఓ వ్యక్తి ప్రభుత్వ స్థలం ఆక్రమించి బాత్రూం నిర్మిస్తున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు ఆర్‌ఐ వాస్తవిక్, సర్వేయర్ సంతోశ్, కార్యదర్శి హిదైతుల్లా మోఖాపై వెళ్లి పరిశీలించారు. బాత్రూం గోడను తొలగించారు.



ఘనంగా అయ్యప్ప పడిపూజ

ఇల్లందకుంట: మండలంలోని రాచపల్లి గ్రామంలో శుక్రవారం బ్రహ్మశ్రీ సువర్ణ శ్రీధర్‌శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు ఆరెల్లి నిరంజన్, జయేందర్, రామచంద్రం, రాజేంద్రప్రసాద్, మధు, దామోదర్ అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.



చిగురుమామిడి: మండలంలోని గాగిరెడ్డిపల్లి చెరువు సమీపంలోని చేతిపంపు పనిచేయడం లేదు. దీంతో బీసీ కాలనీవాసులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని సంబంధిత పంచాయతీ కార్యదర్శి సంపత్‌కు విన్నవించగా జీపీ నిధులు లేనందున మరమ్మతుకు సమయం పడుతుందని తెలపడంతో తాగునీటికి మహిళలు అరకిలోమీటరు దూరం వెళ్తున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
ఖాజామొయినొద్దీన్, మండల పరిషత్ సూరింటెండెంట్, చిగురుమామిడి, 9440490768

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

ఇంగ్లిష్‌పై పట్టు సాధించాలి



చిగురుమామిడి: ఇంగ్లిష్ మెటీరియల్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో పావని, టీచర్లు



రామడుగు: విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో వేణుకుమార్



చరితేష్‌ను అభినందిస్తున్న టీచర్లు

చొప్పదండి: మండల వనరుల కేంద్రంలో ఇంగ్లిష్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలల విద్యార్థులకు ఇంగ్లిపై వివిధ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎంఈవో శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ప్రపంచం కుగ్రామంగా మారుతున్నందునా ఇంగ్లిష్ కమ్యూనికేషన్ అత్యవసరమైందన్నారు. పోటీల్లో శ్రీరుత్విక్, భవ్య, కావ్య, గౌతమ్, రమ్య, మనుశ్రీ గెలుపొందగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈఎల్‌టీసీ కన్వీనర్ సత్యనారాయణమూర్తి, ఉపాధ్యాయులు నర్సయ్య, శివప్రసాద్, శారద, సుధారాణి పాల్గొన్నారు.

రామడుగు: విద్యార్థులు ఇంగ్లిష్‌పై పట్టు సాధిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శుక్రవారం ఇంగ్లిష్ టీచర్స్ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఒలింపియాడ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలు టి. మమత, శ్రీహనీ, శివమణి, స్రవంతి, శరణ్య, సాయిప్రణయ్, ప్రణయ, సుష్మిత, శరణ్య, ఆశ్విత ఎంఈవో వేణుకుమార్ ప్రశంస పత్రాలు అందజేశారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్‌కుమార్, ఇంగ్లిష్ టీచర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నం రమేశ్, సంఘం నాయకులు మహేశ్‌కుమార్, నాగరాజు, దయాకర్, ప్రేంసాగర్, శ్రావణ్, సత్యనారాయణరెడ్డి, అరుంధతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలోని ముదిమాణిక్యం జెడ్పీఎస్ఎస్‌లో ఇంగ్లిష్ టీచర్ అసోసియేషన్-భారతిఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఒలింపియాడ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రథమ బహుమతి కె. సమన్విత బొమ్మనపల్లి, ద్వితీయ బహుమతి జె. శ్రీవర్షిత ఇందుర్తి, సెకండ్ స్ట్రీమ్‌లో మొదటి బహుమతి స్నేహిత మోడల్‌స్కూల్ చిన్నముల్కనూర్, ద్వితీయ బహుమతిని అనుశ్రీ గెలుచుకున్నారు. ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి నాగేశ్వరి ముదిమాణిక్యం, ద్వితీయ బహుమతి పి అక్షయ ముదిమాణిక్యం, తృతీయ బహుమతి ఎండీ మహావీన్ ఇందుర్తి గెలుచుకోగా మండల విద్యాధికారి పావని బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులకు ఇంగ్లిష్ మెటీరియల్ అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థి చరితేష్ జిల్లా స్థాయి ఇంగ్లిష్ ఒలింపియాడ్‌కు ఎంపికైనట్టు హెచ్‌ఎం నీరజ తెలిపారు. కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మండలస్థాయి ఇంగ్లిష్ ఒలింపియాడ్ ఉపన్యాస పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యాడని ప్రశంసా పత్రాన్ని అందించారు. విద్యార్థిని టీచర్ శ్రీనివాస్‌రావు దేశ్‌ముఖ్ అభినందించారు. 18న జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభ



పచ్చునూర్ అంగన్‌వాడీలో శుక్రవారం సభ



కొత్తగట్టులో ఎంపీడీవో కృష్ణప్రసాద్

తిమ్మాపూర్: మండలంలోని పొలంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభలో డాక్టర్ కిరణ్ కుమార్ షుగర్ బోర్డు గూర్చి వివరించారు. ఆరోగ్యకరమైన భోజనం చేయాలని, ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ మాట్లాడుతూ... ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి ఐరన్ లేకపోతే వివిధ సమస్యలు వస్తాయని, ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు కార్యక్రమంలో జెడ్పీహెచ్‌ఎస్ ఇంచార్జి హెచ్‌ఎం జగదీశ్వరచారి, హెచ్‌ఎం రవీందర్ రెడ్డి, ఏఎన్‌ఎం శ్యామల, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

చిన్నపిల్లలకు సెల్‌ఫోన్ ఇవ్వొద్దు

శంకరపట్నం: తల్లిదండ్రులు చిన్నపిల్లలకు సెల్‌ఫోన్ ఇవ్వొవద్దని ఎంపీడీవో కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని కొత్తగట్టు, కన్నాపూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభ నిర్వహించారు. బాలింతలు, గర్భిణులు సీజనల్ పండ్లు, కూరగాయలు ఆహారంగా తీసుకోవాలని సూచించారు. పిల్లలు అల్లరి చేస్తున్నారని సెల్‌ఫోన్లు ఇస్తే ఆరోగ్యంపై దుష్ప్రబావం పడుతుందని వివరించారు. సూపర్‌వైజర్లు కవిత, స్రవంతి, వైద్యాధికారి శ్రావణ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మానకొండూర్‌రూరల్: మండలంలోని పచ్చునూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. సీడీపీవో శ్రీమతి బాలింతలు, తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పిల్లలకు అన్నప్రాసన, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, ప్రణీత, కవిత, తల్లులు పాల్గొన్నారు.